1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 25 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

క్యాసారంలో గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు క్యాసారంలో గల శివాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, ఏసీపీ ఎం.రమేష్‌లు ఆదివారం దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి గణపతి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం చాలా బాగుందని సభ్యులను అభినందించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తూ యువతకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రతినిధులను అభినందనలు తెలిపారు. నిమజ్జన సమయంలో పోలీస్ శాఖ సలహాలు, సూచనలు పాటిస్తూ నిమజ్జనం కార్యక్రమం సంతోషంగా ముగించాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ సీఐ జాన్ రెడ్డి, 20వ వార్డ్ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శిలసారం ప్రవీణ్, వెంకట్ రెడ్డి, మైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, దక్షిణామూర్తి, వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భవిష్యత్తు యువతరానిదే..



నవతెలంగాణ-పటాన్‌చెరు

భవిష్యత్ అంతా యువతరానిదేనని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామంలోని శివాజీ యూత్‌కు చెందిన 50 మంది యువకులు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. యువకులందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన యువత బంగారు తెలంగాణ ఏర్పాటులో సైతం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, నాగరాజు, అబ్బుగారి అరుణ్ గౌడ్, శివాజీ యువజన సంఘం సభ్యులు కృష్ణ, రవి చంద్ర, మహేష్, మహేష్, విజయ్‌కుమార్, సాయికిరణ్, సాయి, తేజ,శివ, అరవింద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



చదువుతో పాటు ఉన్నత విలువలు నేర్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులకు చదువులతో పాటు ఉన్నత విలువలు నేర్పించాలని రాష్ట్ర హ్యాండ్లూ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. మల్కాపూర్ గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయ పురస్కారాలను ఆయన అందజేశారు. జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగారెడ్డి, కంది, కొండాపూర్ ప్రైవేట్ విద్యా సంస్థల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు మొత్తం 1800 వందల మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. కాగా ఆయనకు వివిధ విద్యాసంస్థల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ నరహరి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు నాగేష్, నరసింహులు, నక్క నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ కోనాపూర్ గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ



నవతెలంగాణ-కొండాపూర్, సదాశివపేట

మండల పరిధిలోని సిహెచ్.కోనాపూర్ గ్రామపంచాయతీ రికార్డులను కౌన్సిలింగ్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ స్టేట్ సెక్రటరీ సుల్కంపల్లి ప్రభు పర్యవేక్షణలో శనివారం తనిఖీ చేశారు. కాగా పంచాయతీ నిధుల దుర్వినియోగం పట్ల.. పంచాయతీలో జమ, ఖర్చుల నిధుల వివరాలను పరిశీలించడానికి గ్రామస్తులు గత జూన్ నెలలో పౌర సమాచార అధికారికి, జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు శనివారం పంచాయతీ రికార్డులను పరిశీలించారు. స్టేట్ ఫైనాన్స్, సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చిన నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. కాగా పంచాయతీలో గుర్తి ంచిన అవకతవకలను జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని అధికారులు తెలిపారు. పంచాయతీరాజ్ డీపీఓ గుర్తించిన ఆధారంగా పరిశీలన చేసి అవినీతికి పాల్పడిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నివేదిక ఆధారంగా కోరతామన్నారు. ఈ తనిఖీల్లో స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్ మణికంఠ, హైకోర్టు అడ్వకేట్ చరణ్ కాంత్, స్టేట్ రికార్డ్ ఇన్‌స్పెక్షన్ కమిటీ ఇన్చార్జ్ దేవరాజ్, రికార్డ్ ఇన్‌స్పెక్షన్ కమిటీ మెంబర్ ఎంబి అహ్మద్, స్టేట్ రికార్డ్ ఇన్‌స్పెక్షన్ రాగుల రవి, రికార్డ్ ఇన్‌స్పెక్షన్ చంద్రకాంత్, మోహన్ రావు, మహిపాల్, సెక్రెటరీ సాయిలు, ఐడి కార్డ్ ఇంచార్జ్ మోహన్ దాస్, సిసిఆర్ సభ్యులు నడిమింటి రాము, సంగెపు మైపాల్, తలారి అశోక్ కుమార్, బేగారి మహేందర్, టి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూమికి బదులు భూమివ్వాలి



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణం ఔటర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుకు భూమికి బదులు భూమిని నష్టపరిహారంగా ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. గత ఎనిమిదేండ్ల క్రితం భూసేకరణ పనులు ప్రారంభించినా.. రైతులతో చర్చించి సమస్యలు పరిష్క రించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదన్నారు. కాగా రైతు రామచంద్రం కుటుంబం గతంలో కస్తూర్బా స్కూలుకు రెండు ఎకరాలు భూమిని కోల్పోగా తాజాగా ఔటర్ రింగ్ రోడ్డులో మరో రెండు ఎకరాల భూమిని కోల్పోతున్నదన్నారు. దీంతో తమ ఉపాధి కోల్పోవడంతో పాటు కోట్లాది రూపాయల విలువైన భూమిని కోల్పోతున్నామని బాధిత రైతు వాపోతున్నాడన్నారు. కాగా ఆయనకు ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కోల్పోతున్న రెండు ఎకరాల భూమికి వేరేచోట భూమిని చూపించాలని డిమాండ్ చేశారు. పాత ఆర్డీఓ కార్యాలయం ఎదుట, రైల్వే స్టేషన్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. గజ్వేల్ పట్టణం లోని వర్గల్ కమాన్ నుంచి బాలుర విద్యా సౌధ, సంగాపూర్, ఆర్ అండ్ ఆర్ కాలనీ వర్గల్ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా వస్తున్న భారీ లారీలు, వాహనాలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయ న్నారు. వేలాది ఎకరాల భూమిని సేకరించి ముంపు గ్రామాల వారికి ఇండ్లు నిర్మించిన ప్రభుత్వం.. రైతుతో మాట్లాడి భూమికి భూమి నష్టపరిహారం కల్పించి పేద కుటుంబాలను ఆదుకోవాలన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణాలను పూర్తి చేసి.. ప్రజలను ప్రమాదాల భారీ నుంచి కాపాడాలన్నారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన జీతాలను వెంటనే అమలు చేయాలని, కొత్త మెనూ కేటాయించి బడ్జెట్‌ను పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ.. 2012 మార్చి 31న అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అధనంగా రూ.2,000లు పెంచుతున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. యూనియన్ చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జీయ. ఎంస్ నెం.85 విడుదల చేశారన్నారు. కానీ ఇప్పటివరకు కార్మికులకు పెరిగిన వేతనాలు ఇవ్వలేదన్నారు. పెండింగ్ బిల్లులు కూడా విడుదల చేయడం లేదన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే కార్మికులు అప్పులు చేసి సరుకులు వచ్చి మధ్యాహ్న భోజనం పెడుతునా ్నరన్నారు. అప్పులు పెరుగుతున్నాయి తప్పా.. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. మధ్యాహ్న భోజన కార్మి కుల వేతనాలకు బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ బాలలక్ష్మి, శశిరేఖ, కనకలక్ష్మి,సుగుణమ్మ, ఈశ్వరమ్మ, పద్మ, కరీమ్, చారీ, గంగా, లీలా, వజ్రమ్మ, వెంకటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిసెట్‌లో జోగిపేట విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్



నవతెలంగాణ-జోగిపేట

అగ్రిసెట్ ఎగ్జామ్‌లో సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణానికి చెందిన గోట్టి ముకుల తేజశ్రీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. తేజశ్రీనర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోనీ డాక్టర్ డి. రామానాయుడు విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ టెక్నాలజీలో రెండేండ్లు అగ్రికల్చర్ సీడ్స్ టెక్నాలజీలో కోర్స్ పూర్తి చేసింది. 87 మార్కులు సాధించి తేజ శ్రీ రాష్ట్రస్థాయి ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు గొట్టిముక్కల స్వప్న, నరసింహ చారీలు మాట్లాడుతూ.. తమ కూతురికి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం రావడం పట్ల చాలా గర్వంగా ఉందన్నారు.

నేడు వివిధ కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలో బ్రాహ్మణ, విశ్వకర్మ, నాయీబ్రాహ్మణ, రజక, మాల, మన్నెగూడెం యాదవ సంఘల నూతన భవనాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి నేడు(సోమవారం) ప్రారంభించనున్నట్టు సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి తెలిపారు. అనంతరం శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో సమావేశం, భోజనం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరు కావాలని కోరారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం

ఉద్యమం ఉధృతం

- జేఏసీ ఆధ్వర్యంలో 29న సడక్ బంద్
- 30న నాలుగు మండలాలతో పాటు గ్రామాల బంద్.. చేర్యాలలో వంటావార్పు
- అక్టోబర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాధర్నా



నవతెలంగాణ-చేర్యాల

అన్ని అర్హతలున్న చేర్యాలను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యాన్ని ఈ ప్రాంత ప్రజలకు అందేలా చూడాలన్న డిమాండ్ గత కొన్ని యేండ్లుగా కొనసాగుతున్నది. భవిష్యత్ కార్యాచరణ కోసం సాధన సమితి, జేఏసీ ఏర్పాటు చేయడమే కాకుండా నాలుగు మండలాల విద్యార్థి,రాజకీయ, యువజన, వర్తక, వాణిజ్య, ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజలను ఏకం చేస్తున్నారు. చేర్యాల ప్రాంత అస్థిత్వాన్ని కాపాడుకుని పూర్వ వైభవాన్ని పొందడానికి కృషి చేయాలని సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. భౌగోళికంగా, రాజకీయంగా అన్ని అర్హతలున్న చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు బలంగా కోరుతున్నారు.

చేర్యాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేర్యాల, కొమురవెళ్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలను కలుపుతూ చేర్యాలను డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. దీంతో చేర్యాల డివిజన్ కోసం జేఏసీ ఆధ్వర్యంలో పలు అఖిలపక్ష పార్టీల నాయకులు ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోల తోపాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ మధ్య కాలంలో మెదక్ జిల్లా రామయంపేట, నల్గొండ జిల్లాలో చెండూర్, భూపాలపల్లి జిల్లాలో కాటారం మండలాలను రెవెన్యూ డివిజన్‌లుగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని డిమాండ్ చేస్తున్నారు.

గతంలో నియోజ కవర్గ కేంద్రంగా కొనసాగిన చేర్యాల కాలక్రమేణా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో చిన్న మండలంగా మారింది. పరిపాలనా సౌలభ్యం పేరిట ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జనగామ నియోజకవర్గం నుండి చేర్యాల, మద్దూర్, కొమురవెళ్లి, దూల్మిట్ట మండలాలు వరంగల్ జిల్లా నుంచి విడిపోయి సిద్దిపేట జిల్లాలో విలీనమయ్యాయి. రెవెన్యూ డివిజన్ అయ్యేందుకు అన్ని అర్హతలున్న చేర్యాల పాలకుల ఆదరణకు నోచుకోవడం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేర్యాల, కొమురవెళ్లి మండలాలను రెవెన్యూ పరంగా సిద్ధిపేట ఆర్డీవో పరిధిలో చేర్చారు. మద్దూరు, దూలిమిట్ట మండలాలను హుస్నాబాద్ డివిజన్‌లో చేర్చారు. పోలీస్, విద్యుత్ శాఖలను హుస్నాబాద్ డివిజన్ పరిధిలోకి చేర్చి వ్యవసాయ శాఖను గజ్వేల్ డివిజన్ కు చేర్చారు. జిల్లా సిద్దిపేట, నియోజకవర్గం జనగామ, పార్లమెంట్ పరిధిగా భువనగిరి కొనసాగుతుండగా దీనికి తోడు డివిజన్ విషయంలో ఒక్కో శాఖను మూడేసి ప్రాంతాలకు కేటాయింపచేయడంతో ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులకు తిప్పలు తప్పడం లేదు.

గతంలో చేర్యాలలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒకరోజు నిరాహారదీక్ష చెప్పటారు. జనగామ కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాలుగు మండలాల గ్రామపంచాయతీల ఏకగ్రీవ తీర్మానాలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరీశ్‌రావుకు అందజేశారు. నవంబర్ 2019 లో మంత్రి హరీశ్‌రావు చొరవ వహించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు విన్నవించారు. స్పందించిన సిఎస్ సోమేశ్ కుమార్ చేర్యాల ప్రాంత భౌగోళిక పరిస్థితులపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది జరిగి రెండేండ్లు గడుస్తున్నా రెవెన్యూ అంశం ఏర్పాటుకు కార్యరూపం దాల్చకపోవడంతో సందిగ్ధత నెలకొంది.గత ఆరేండ్లుగా చేర్యాలను డివిజన్ ఏర్పాటు చేయాలని ఆందోళనలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆందోళనలు, రేలేనిరహార దీక్షలతో ఈ ప్రాంత ప్రజలు తమ గళాన్ని వినిపిస్తున్నారు.

పోరాటాన్ని ఆపేది లేదు



చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలతో పాటు ఈనెల 29న సడక్ బంద్ చేపట్టనున్నాం. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షలతో పాటు ఈనెల 30న నాలుగు మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని గ్రామాల బంద్ చేపట్టి.. చేర్యాలలో వంటావార్పు నిర్వహి స్తాం. అక్టోబర్ రెండు లేదా మూడో వారంలో అన్ని రాజకీ య పార్టీల రాష్ట్ర నాయకత్వంతో చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మహాధర్నా నిర్వహిస్తాం.

దాక్టర్ రామగల్ల పరమేశ్వర్, జేఏసీ చైర్మెన్ చేర్యాల

గీత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

- మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీఘనాపూర్

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. హవేలీఘనపూర్ మండల పరిధిలోని రాజుపేట శివారులో హరితహారంలో భాగంగా ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. ముందుగా గ్రామంలోని రేణుక మాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో ఈత వనం పెంచేందుకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులపై ఆధారపడి జీవించేవారిని గత పాలకులు విస్మరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులపై ఆధారపడి జీవించే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలని ఉద్దేశంతో వివిధ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గీత కార్మికులకు, పింఛన్ మంజూరు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. హరితహారంలో భాగంగా భావితరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ రకాల ఫలాలను అందించే మొక్కలను నాటుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛమైన కల్లు ను అందించే దిశగా చర్యలు చేపడుతూ ఈత వనాలను పెంచుతున్నట్లు చెప్పారు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువులకు మరమ్మతులు చేసుకొని కట్టలపై ఈత మొక్కలు నాటుతున్నామన్నారు. నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజపేట గ్రామ శివారులో సుమారు మూడు ఎకరాల్లో 2000 మొక్కలను నాటినట్టు తెలిపారు. ప్రస్తుతం 800 మొక్కలు నాటుతున్నామని, మరో 1200 మొక్కలు త్వరలో నాటనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్‌లావణ్య రెడ్డి, రాజుపేట సర్పంచ్ సరిత సాయ గౌడ్, ఎంపీటీసీలు స్వప్న దుర్గారావు, జ్యోతి సిద్దిరెడ్డి వాడి సర్పంచ్ యామి రెడ్డి, నాయకులు బిక్షపతి రెడ్డి, పాండురంగ రావు, బాబా గౌడ్, నారాగౌడ్, గౌడ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మున్సిపాల్టీగా బొల్లారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.6 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రూ.60 కోట్ల నిధులతో బొల్లారం మున్సిపాల్టీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో రూ.6.4కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పరిపాలన వికేంద్రీకరణ చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ పటాన్చెరు నియోజకవర్గంలో మూడు కొత్త మున్సిపాల్టీలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతి మున్సిపల్ అభివృద్ధికి నేటి వరకు రూ.60 కోట్ల నిధులు వెచ్చిస్తూ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రతీ కాలనీలో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తూ.. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి నల్లా కనెక్షన్లు అందిస్తున్నామన్నారు. పూర్తి పారదర్శకతతో అవినీతి లేకుండా పరిపాలన అందిస్తున్నామన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఉపాధి నిమిత్తం జీవనం కొనసాగిస్తున్నారని, వారందరూ తెలంగాణ బిడ్డలేనన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం కోసం నాలుగు కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్టు తెలిపారు.. త్వరితగతిన ఆధునిక వసతులతో కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజలు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరిస్తారని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా అవి ఆశీర్వాదాలనీ అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మెన్ రోజా బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుల, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీ వేసి.. ఐఆర్ ప్రకటించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి లు హాజరై మాట్లాడారు. గత పీఆర్సీ గడువు ముగిసినందున.. వెంటనే పీఆర్సీ కమిటీని వేయాలని, ఐఆర్ ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని, కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ఎలాంటి ఆటంకం రాకుండా ప్రభుత్వం చొరవ తీసుకొని పారదర్శకంగా చేపట్టాలన్నారు. కేజీబీవీలో పనిచే స్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు బేసిక్ ఇవ్వాలని, రెసిడెన్షి యల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు వర్తింపజేయాలని, మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న పదోన్నతుల్లో భాగంగానే భాషా పండితుల పదోన్నతులు ఇవ్వాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి సాయిలు, కోశాధికారి పి. శ్రీనివా సరావు, ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్, ఎం. సువర్ణ, జిల్లా కార్యదర్శులు యం.శామయ్య, యం.నరసయ్య బి.సాయితేజ, జగన్మోహన్, కే.సుదర్శన్, వి. అనురాధ, కృష్ణంరాజు, చందర్ రాథోడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులపై నిర్బంధాన్ని ఆపాలి

- యూనియన్లతో చర్చించి సమస్యలను పరిష్కరించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపి.. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని స్థానిక సుందరయ్య భవన్‌లో అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సుందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, ఔట్సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కోశాధికారి మంగా మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం 14 రోజుల నుండి సమ్మె చేస్తుంటే.. పరిష్కరించాల్సిన ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. వెంటనే యూనియన్‌లతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 40 ఏండ్ల నుంచి పనిచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్, ఆయాలను వెంటనే పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులు సమస్య పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా ఉద్యమించాలని.. కార్మిక ఉద్యోగ సంఘాల మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, అంగన్వాడి యూనియన్ నాయకులు ఏసు మని, సంగీత, గౌరమ్మ, నాగరాణి, బాలమణి, భ్రమరాంబ, అమృత, అంగన్వాడి టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో అధికారాన్ని సాధిద్దాం



నవతెలంగాణ-సిద్దిపేట

ఐక్య ఉద్యమాలతో అధికారాన్ని సాధిద్దాం అని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఓబిసి రిజర్వేషన్ల సాధన సమితి కోఆర్డినేటర్ పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1873లో సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి 150 ఏండ్లు అయిన సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో జిల్లాలోని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 'బీసీ కుల సంఘాల ఆలోచన పరుల సమాలోచన సదస్సు'ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి యాదవ్ మాట్లాడు తూ.. చేతివృత్తులు, శ్రామిక కులాలుగా, ఉత్పత్తి, సేవా కులాలుగా ఉన్న తాము విడివిడిగా కొట్లాడి హక్కులు సాధించుకోలేమన్నారు. ఉమ్మడి ఐక్యవేదిక ద్వారా ఐక్య ఉద్యమాల్ని నిర్మించి హక్కుల్ని సాధించుకోగలు గుతామని పిలుపునిచ్చారు. సభాధ్యక్షులుగా లక్కరసు ప్రభాకర్ వర్మ, నాయకులు మామిళ్ల ఐలయ్య యాదవ్, కోరే ఎల్లయ్య కురుమ, తుమ్మల శ్రీనివాసు, బొంపల్లి శ్రీహరి, దరిపల్లి శ్రీనివాసు, నాయక మల్లయ్య, అగుళ్ల శంకర్, బూర మల్లేశం, గడ్డం వెంకటయ్య, కోత్వాల్ నరేందర్, ఆకుల ప్రశాంత్, బోయ రాములు మాట్లాడు తూ.. 78, 79వ రాజ్యాంగ సవరణ ద్వారానే స్థానిక సంస్థల్లో బీసీ మహిళలకు హక్కులు సాధించుకున్నప్పుడు.. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన మహిళా రిజర్వేషన్ బిల్లులో వాటా కేటాయించకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాదం కలిగించడమేనన్నారు.తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి , ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ సద్గుణ, మాజీ మిడిదొడ్డి ఎంపీపీ పంజాల కవిత గౌడ్ , పయ్యావుల పూర్ణిమ ఎల్లం , దాసరి భాగ్య శ్రీనివాస్ యాదవ్ , పాతుకుల లీలాదేవి వెంకటేష్ యాదవ్ మాట్లాడారు. ఐక్య ఉద్యమం ద్వారా మాత్రమే లక్ష్యాన్ని సాధించుకుందామని, భవిష్యత్తులో ఈ వేదిక సిద్దిపేట కేంద్రంగా ప్రారంభమై మొత్తం లక్ష్యాన్ని సాధించే వరకు ముందుకు సాగాలని తామంతా భాగస్వామ్యం అవుతామని ఏకగ్రీవంగా ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళల కోటా తేల్చాలని, రెండో తీర్మానంగా జాతీయ జనగణన చేపట్టి అందులో కులగణన చేర్చాలని, మూడో తీర్మానంగా చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ కూడా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ రిజర్వేషన్లను కూడా ఆమోదిస్తూ వెంటనే చట్టం చేయాలని తీర్మానించారు. భవిష్యత్తులో సంస్థ చేపట్ట బోయే ఏ కార్యక్రమంలోనైనా అందరం పాల్గొంటామని తీర్మానం చేశారు.

న్యాయవాదుల రక్షణ చట్టం కోసం ఢిల్లీలో ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

న్యాయవాదుల రక్షణ చట్టం కోసం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వద్ద ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , అధ్యక్షులు కిరణ్‌కుమార్, రామచంద్రరెడ్డి, శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగేష్, ఆనంద్ మోహన్, అనంత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి,రవీందర్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆశా వర్కర్ల సమ్మె



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు తెలిపారు. సంగారెడ్డిలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది ఆశా వర్కర్లు గత 18 ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారన్నారు. రిజిస్టర్లు రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని విధానం, బిపి షుగర్ థైరాయిడ్ జబ్బులను గుర్తించడం, గర్భిణీ బాలింతలు చిన్నపిల్లలకు సేవలందించడం లాంటి ఎన్నో పనులు చేస్తున్నారన్నారు. కరోనా సమయంలోనూ ప్రాణాలను తెగించి విధులు నిర్వహించారని.. అయినప్పటికీ వారికి కనీస వేతనం ఇవ్వకపోవడం సరికాదన్నారు. వారికి రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలన్నారు. ఆయా డిమాండ్ల సాధనకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సమ్మెను కొనసాగించాన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వరలక్ష్మి, ఉపాధ్యక్షులు ప్రశాంతి, వీరమని, నాయకులు నరసమ్మ, లక్ష్మి, సువర్ణ, గంగ, మనిలా తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. ఖేడ్ ప్రాంత ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం రూ.5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలన్నారు. సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కమిటీ సమావేశాన్ని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడ ుతూ.. ఖేడ్ ప్రాంతంలో అనేక వనరులు ఉన్నప్పటికీ.. పాల కుల చిత్తశుద్ధి లేకనే వాటిని వినియోగించడం లేదన్నారు. 'అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని' అన్నట్టు ఈ ప్రాంత పరిస్థితి ఉన్నదన్నారు. సమగ్రాభివృద్ధికి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి.. బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. అలాగే మినీ యూనివర్సిటీని నిర్మించి.. రైల్వే లైన్, జాతీయ రహదారులను పూర్తి చేయాలన్నారు. ఇది పూర్తి కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖేడ్ ప్రాంతానికి రూ.5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలన్నారు. సమావేశంలో పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, నాయకులు నర్సింలు, అరుణ్ కాన్సిరాం, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
సోమవారం | 25 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

క్రీడలకు వేదికగా పటాన్‌చెరు



నవతెలంగాణ-పటాన్‌చెరు

క్రీడలకు కేంద్రంగా పటాన్‌చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గత మూడ్రోజులుగా పటాన్‌చెరు పట్టణంలో జరుగుతున్న సంగారెడ్డి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు శనివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్‌కుమార్, ఎంఈఓ రాథోడ్, ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గౌసుద్దిన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో ప్రముఖులు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు జహీరాబాద్ పట్టణంలోని గడి వీధిలో గల రాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహా గణపతి విగ్రహాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ వై.నరోత్తంలు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సార్వజనిక కమిటీ అధ్యక్షులు అల్లాడి వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తంజీం, మాజీ కౌన్సిలర్ రంగా అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు వైజ్యనాత్, వెంకటేశం, గణేష్ కమిటీ సభ్యులు పాండు, పవన్, ఆకాష్, ప్రదీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-సదాశివపేట

చింతా ప్రభాకర్‌తోనే అభివృద్ధి సాధ్యమని బౌసర్ క్షత్రియ సమాజం అధ్యక్షులు వాధోని చంద్రశేఖర్, వారి సభ్యులు అన్నారు. హట్కర్‌పేట భవాని మందిరంలో ఆదివారం క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి చింత ప్రభాకర్‌కు మద్దతు ప్రకటించారు. ఆయన్ను శాలువా పూలదండలతో సన్మానించి తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చింత గోపాల్, పార్టీ పట్టణాధ్యక్షులు చిలమల్లన్న, కో ఆప్షన్స్ సభ్యులు కోడూరు అంజయ్య, సమాజం పెద్దలు రమేష్ గన్నుతి, ఉపాధ్యక్షులు త్రయంబక్, కార్యవర్గ సభ్యులు మహేంద్ర, పాండురంగం, అర్జున్, సత్యనారాయణ, దయానంద్, అమర్నాథ్ ,మహేంద్ర కర్, శ్రీనివాస్, ప్రకాష్ ,సంజీవరావు, దండిగే నరేందర్,తదితరులు పాల్గొన్నారు.



స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వీపర్‌లను, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయినీ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వీపర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వమే మధ్యాహ్న భోజన కార్మికులకు వంట సరుకులు, గ్యాస్ సిలిండర్లు, వంట పాత్రలను సరఫరా చేయాలన్నారు. కేరళ ప్రభుత్వం కార్మికులకు చెల్లిస్తున్న వేతనాల మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 6 నెలల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బోయిని లక్ష్మి, స్వీపర్స్ శోభ,గాలెమ్మ, జ్యోతి, స్వరూప, మహెర్నిస, జానమ్మ సత్తయ్య, లక్ష్మి బాయి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



గణనాథుడికి ప్రముఖుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీ, పాత బస్తీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రాజశేఖర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తిలో గణేష్ మండపం వద్ద మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ బాచుపల్లి జైపాల్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.



బొల్లారం మున్సిపల్ పరిధిలోని స్థానిక కాలనీలలో 7వ రోజైన ఆదివారం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడి మండపాల వద్ద కమిటీ సభ్యులు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి వినాయక పూజలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయా మండపాల కమిటీ సభ్యులు చంద్రారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, కృష్ణ రెడ్డి , చంద్రారెడ్డి, వెంట్ రెడ్డి, చక్రపాణి(బొల్లారం మున్సిపల్ బి.సి సెల్ అధ్యక్షులు), జె.జె సింగ్, నర్సింలు, శ్రీను, శ్రీను, సురేష్, శ్రీనివాస్, సలీం, నవీన్, కమిటీ నిర్వాహకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.



గణనాధునికి విక్రమ్ రెడ్డి పూజలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని గణనాథుడి మండపాలను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు యువ నేత గూడెం విక్రమ్ రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ సంజీవ, స్థానిక యువజనులు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రాణం విలువ ఎంతో గొప్పది

- యువత ప్రమాదరహిత ప్రమాణాలు పాటించాలి
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- హోప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, హెల్మెట్‌ల పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

ప్రాణం విలువ ఎంతో గొప్పదని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. జోగిపేటలోని హైస్కూల్ గ్రౌండ్లో హోప్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జె.కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రయివేటు హాస్పిటల్‌లు వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని, మానవతా దృక్పథంతో హోప్ న్యూరో ఆసుపత్రి సేవా కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం ఎంతో ముఖ్యమన్నారు. ముఖ్యంగా నేటి యువత అజాగ్రత్తతో వాహనాలు నడిపి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయటకు వస్తున్నారంటే తమ కుటుంబాలను గుర్తుచేసుకొని తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగల్చ కూడదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎన్నో చర్యలు చేపడుతున్నదన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత సమాజానికి ఎంత అవసరం, అందుకు అనుగుణంగా తగు రోడ్డు ప్రమాద జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హోప్ ఆస్పత్రి వారు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేశారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, డిక్కీ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చంటి రాహుల్ కిరణ్, అందోల్ ఎంపీపీ అధ్యక్షులు బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వట్పల్లి మాజీ మార్కెట్ చైర్మెన్ రజనీకాంత్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఫైజల్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, నాగరత్నం గౌడ్, సత్యం, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, బిర్లా శంకర్, ఉస నాగరాజు, నాయి కోటి అశోక్, పింటూ, విజయ్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, ఆస్పత్రి సిబ్బంది భాను తదితరులు పాల్గొన్నారు.



విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-సదాశివపేట

విగ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ అన్నారు. పట్టణ పరిధిలోని దత్తాత్రేయ వినాయక్ సేవా సదన్ దత్తాత్రేయ మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, విశ్వనాథ్, విద్యాసాగర్ రెడ్డి, శివ, అంజయ్య, మాజీ కౌన్సిలర్ క్రిష్ణ, అర్జున్‌గౌడ్, మల్లేషం, మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.50వేల సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలం పరిధిలోని కానుకుంట ముదిరాజ్ సామాజిక వర్గ పెద్దల కోరిక మేరకు నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయానికి జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ తన సొంత నిధులు రూ.50వేలను ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గస్థాయిలో ప్రతీ దేవాలయ నిర్మాణానికి తనవంతు సాయం అందిస్తున్నారన్నారు.

అందోల్ అభివృద్ధే ధ్యేయం

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా
- మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-పుల్కల్

అందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడమే తమ ధ్యేయమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. పుల్కల్ మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఇనాం భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమది కల్లబొల్లి మాటలు చెప్పే ప్రభుత్వం కాదని.. చెప్పిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామన్నారు. గత 60 ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. కేవలం తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ గడపకు ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత తమ అధినేత కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ.. నిం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్నామన్నారు. కాగా ఇటిక్యాల గ్రామస్తులు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న కళ నేడు సహకారం అయిందన్నారు. సుమారు 418 మందికి ఇనాం భూముల పట్టాలు అందజేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆందోల్ నియోజకవర్గం రూపు రేఖలనే మార్చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చంటి



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు..

కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారందరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.

రాహుల్ కిరణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్, ఆత్మ కమిటీ మండలాధ్యక్షులు యాదగిరి రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పల్లె సంజీవయ్య, ఇటిక్యాల గ్రామ సర్పంచ్ మన్నే రాదయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పడమటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరగాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 28వ తేదీన నిర్వహించే విగ్నేశ్వరుల నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. శనివారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సార్వజనిక కమిటీ సభ్యులతో కలిసి పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులు విగ్నేశ్వరులను నిమజ్జనానికి తరలించే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరం ఉన్న చోట భారీ కేడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సాహ విగ్రహాలను తరలించేందుకు మున్సిపల్, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. విగ్రహాలను తరలించే రోడ్లపై గుంతలు లేకుండా చూడాలన్నారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్లపై గుంతలను పూడ్చాలన్నారు. నారింజ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున కట్టుదిట్టమైన భద్రతతో నిమజ్జన కార్యక్రమానికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సార్వజనిక గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లాడి వీరేశం, సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అల్లాడి నర్సింలు, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, బెజుగం సతీష్, సాయి రెడ్డీ విఠల్ రెడ్డీ, సుభాష్ రెడ్డీ, వైజ్యనాత్, సార్వజనిక కమిటీ సభ్యులు భాస్కర్, మహేందర్ గొడ్కే, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అనునాయులకే 'డబుల్' ఇండ్లు..

నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ అనునాయులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారని ఐన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహా రెడ్డి ఆరోపించారు. పట్టణంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న స్థానికులకు, ఇతర రాష్ట్రాల, జిల్లాల నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయన్నారు. నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది అర్హులుగా ఉన్నప్పటికీ.. ఇతర తొమ్మిది నియోజక వర్గాల్లో వున్న వారిని సుమారు 4000 వేల మందిని తీసుకు వచ్చి కొల్లూరు అలాగే పటాన్‌చెరు నియోజకవర్గంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయించడం



దారుణమన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని కేవలం వేయిమందికి ఇవ్వగా.. అందులోనూ సగానికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలే ఉన్నారన్నారు. స్థానికంగా ఉంటున్న అసలైన పేదలకు ఇండ్లు కేటాయించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు కిషన్, రతన్‌సింగ్, అశోక్, బద్రుద్దిన్ నర్సింహ, లక్ష్మణ్, అంబదాస్, మధురెడ్డి శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మున్సిపాల్టీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు మున్సిపాలిటీలోని2,3,5,10, వార్డుల్లో గల ఏఎస్ నగర్, పటేల్ కాలనీ,శివాజీ చౌక్ కాలనీల్లో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించారు. ఆయా వార్డుల్లోని పలు అభివృద్ధి పనులు, రోడ్ల, డ్రైన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏఎంసి వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, వైస్



చైర్మెన్ పరుశురాం, కౌన్సిల్ సభ్యులు మాజిద్,స్వప్న అభిషేక్ షెట్కార్, నర్సింలు,కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు నగేష్ సేట్, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

ఖేడ్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం..

నవతెలంగాణ-సదాశివపేట

దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ ఆరోపించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని తంగడపల్లి గ్రామంలో ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. దళితులకు ఇచ్చే 101 యూనిట్ల ఉచిత విద్యుత్.. అధికారుల నిర్లక్ష్యం వల్లే అమలు కావడం లేదన్నారు. కాబట్టి 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇచ్చే జీవో నెంబర్ 342ను అన్ని గ్రామాల్లో ప్రతీ దళిత కుటుంబానికి వర్తింపజేయాలన్నారు. అలాగే ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు మల్లేశం, నాయకులు ఆనంద్, సురేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, బాలరాజ్, పవన్, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.



14వ రోజుకు అంగన్వాడీల సమ్మె..



నవతెలంగాణ-జోగిపేట

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఆదివారానికి 14వ రోజుకు చేరింది. కాగా ప్రభుత్వం స్పందించి.. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమింపబోమని వాళ్లు స్పష్టం చేస్తున్నారు.

జోగిపేటలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్యం పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలం చెందారన్నారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు. తక్షణమే అంగన్వాడి ఉద్యోగులతో యూనియన్లతో చర్చలకు ప్రభుత్వం అధికారులు ముందుకు రావాలన్నారు. అంగన్వాడీల పైన బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వారి పోరాటానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, అంగన్వాడీలు ఇందిర, శేకమ్మ, అరుణ, శోభారాణి, సాయమ్మ, హిమబిందు, సుమిత్ర, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు



పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి వినాయక విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 14 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించ కపోవడం దుర్మార్గమన్నారు. అలాగే అంగన్వాడీ సిబ్బంది పట్ల అబద్దపు ప్రచారాన్ని ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా స్పందించి.. అంగ న్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ యూ నియన్ నాయకులు సంగీత, లక్ష్మీ, ఇందిరా, విజయలక్ష్మి, మహేశ్వరి, మౌనిక, సంగీత, కల్పన, అనురాధ, తదితర టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెలో ఆదివారం ఆకులు తింటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు మాట్లాడుతూ.. గత 14 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఏండ్ల తరబడి పనిచేస్తున్నా.. కనీస వేతనం





అమలు చేయకపోవడం, పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పసటికైనా ప్రభుత్వం స్పందించి.. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు భ్రమరాంబ, అరుణ, శశికళ, భ్రమ రాంబ, శాంతమ్మ, సునంద, ప్రమీల, అనసూజా తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఖేడ్‌లో 14వ రోజు అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. మానవహారం చేపట్టి.. నిరసన తెలియజేశారు.



జిన్నారంలో విశ్వకర్మల అన్నదానం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక గాంధీ వీధిలో ఏర్పాటుచేసిన విశ్వకర్మ సంఘం గణనాథుడి మండపం వద్ద నిర్వాహకులు ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు గూడెం విక్రమ్ రెడ్డి బృందం, జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ బృందం, స్థానిక నేతలు గణనాధుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్థానికంగా గల వివిధ మండపాల వద్ద పలువురు అన్నదాన కార్యక్రమాలను ప్రత్యేక పూజలను విశేషంగా చేపట్టారు. ఆయా మండపాల వద్ద బీజేపీ సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి బృందం పాల్గొని పూజలు నిర్వహించారు. మండలంలోని ఊట్ల లో మాజీ సర్పంచ్ శివరాజ్,రమేష్ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవ, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రామ్మూర్తి ప్రతినిధులు ఆనంద్ చారి, శ్రీధర్ చారి, వికాస్, ఆనంద్, నాగేశ్ చారి ,బాలు చారి, నరేష్ చారి, కిషోర్, హనుమంత్ బృందాలతో పాటు మండపాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

బంజారాహిల్స్ వినాయక మండపం వద్ద అన్నదానం



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని సంగాయిపేట గ్రామంలో బంజారాహిల్స్ వినాయక మండపం వద్ద గ్రామానికి చెందిన అంబటి గోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డిలు ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి ఏటా వినాయక ఉత్సవాలను సుఖ సంతోషాలతో నిర్వహించుకునే విధంగా వినాయకుని ఆశీస్సులు గ్రామస్తులందరికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గోపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, టి. వెంకటరెడ్డి, అల్లు సుధీర్ రెడ్డి, నర్సింలు, కుమార్, మల్లేశం, టి. యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

సోమవారం | 25 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని శంకాపూర్ గ్రామంలో ఈ నెల 26వ తేదిన ఏర్పాటు చేస్తున్న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు రావాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి రజక సంఘం నాయకులు ఆహ్వానం పలికారు. మండల రజక సంఘం అధ్యక్షుడు రాయిలాపురం శ్రీనివాస్ రజక సంఘం సభ్యులు విగ్రహ దాత మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆమె నివాసం లో కలిసి ఆహ్వానించారు. అనంతరం మండల కేంద్రం లో మండల రజక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ శంకాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు తాను స్థలం దానం చేశానని, విగ్రహానికి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి దానం చేశారన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రజక సొదరులందరు హాజరు కావాలని, కార్యక్రమానికి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మల్లేష్, సిద్దిరాములు, కుమార్, మహేష్ లు పాల్గొన్నారు.

యాదవ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-నార్సింగి

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని ఖాస్లాపూర్ గ్రామంలో యాదవ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా దాత ఏశబోయిన ప్రశాంత్ ఆర్ధిక సహకారంతో యాదవ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందజేసిన ఏశబోయిన ప్రశాంత్‌కు అన్న ప్రసాదం స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు, ఎంతో ఉత్సాహంతో నవరాత్రులలో పాల్గొనంటున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామం గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘానికి ఫంక్షన్ హాల్ కొరకు రూ.15 లక్షలు ఇచ్చి, సంఘ అభివృద్ధికి కృషి చేసినందుకు నస్కల్ గౌడ సంఘ సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశ సిద్ధిరాములు మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రాజు, ఎల్లం, దుర్గయ్య, అధ్యక్షులు ఎర్ర గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని పూజలో మెదక్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని శాంతినగర్, వాసవినగర్ కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయకులను ఆదివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విఘ్నేశ్వరుడు అందరిని చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, నాయకులు రామకృష్ణ, మధుసూదన్ రావు, శంకర్, కొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పోశారు.. మొరం పోయడం మరిచారు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్డు నుంచి చిలకలమ్మ గుడి వరకు దాదాపు రెండు నెలల క్రితం సీసీ రోడ్డు పోశారు. కానీ సీసీ రోడ్డుకు ఇరువైపులా మొరం పోయడం మరిచారు. సీసీ రోడ్డు ఇరుకుగా ఉన్నందున వచ్చిపోయే వాహనాలకు యాక్సిడెంట్లు అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లు ఖర్చుపెట్టి సీసీ రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన సీసీ రోడ్లకు ఇరువైపులా మొరం పోయడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్ వెంబడి ఒక్కటే వాహనం వెళ్లడానికి అనుకూలంగా ఉందని ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సీసీ రోడ్డుకు ఇరు వైపుల మొరం పోయించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి



నవతెలంగాణ- కొల్చారం

గణేశ్ నిమజ్జన ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై మహ్మద్ గౌస్ సూచించారు. మండల కేంద్రం కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సభ్యులతో, వినాయక మండప నిర్వాహకులతో కలిసి ఆదివారం శాంతి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో యువత తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డీజేలకు అనుమతి లేదని, చెరువుల వద్ద జాగ్రత్తగా గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా రాజాగౌడ్, ఉప సర్పంచ్ చెన్నయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్, నాయకులు చంటయ్య, కండాక్టర్ సంగమేశ్వర్, చౌరిగారి చిన్న రాములు, అంజనేయులు, కానిస్టేబుల్ మహేష్, హొంగార్డు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పైతరలో వైభవంగా గోకులాష్టమి వేడుకలు



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం గోకులాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుని వేషం వేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పైతర గ్రామంలో కృష్ణుని వేషధారణలో చిన్నారులు ఉట్టికొట్టి సందడి చేశారు. భజన మండలి సభ్యులు భక్తి శ్రద్ధలతో తబలాలు వాయిస్తూ పలువురిలో సంతోషాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక దందాను అడ్డుకునేదెవరు..!

- కలెక్టర్, ఎస్పీ కళ్లెదుటే దర్జాగా రవాణా
- నంబర్ ప్లేట్, లైసెన్స్ లేకున్నా అడిగేవారులేరు
- నిద్రమత్తులో పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు





నవతెలంగాణ-మెదక్

సహజ సంపదను కొల్లగొట్టి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు పొందకుండానే పట్టపగలే వాగులను తవ్వేస్తూ యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అడిగేవారు, అడ్డుకునేవారు లేకపోవడంతో మూడు ట్రాక్టర్లు, ఆరు ట్రిప్పులుగా ఇసుక దందా కొనసాగుతుంది. కలెక్టర్, ఎస్పీల కళ్లెదుటే లైసెన్స్ లేకుండా నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నా.. దందాను అడ్డుకునే దమ్ము ఎవరికుందని ఇసుకారులు సవాల్ విసరడం జిల్లా యంత్రాంగం అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తుంది. మెదక్ జిల్లాలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. హల్దీ, మంజీరా వాగుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఇసుక అక్రమ రవాణా చేస్తూ లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. తమకు అనుకూలమైన ప్రాంతాల్లో ఇసుక డంప్‌లను నిల్వ చేస్తున్నారు. నూతన భవనాల నిర్మాణాలను ఒక్కో ట్రిప్పు రూ.4 నుంచి 5 వేలకు విక్రయిస్తుండగా, వాగు సమీపంలోని పలు ఇసుక పాయింట్లకు రూ.1800 లకు ట్రిప్పు చొప్పున విక్రయిస్తున్నారు. తెల్లవారిందంటే చాలు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. డ్రైవర్లకు లైసెన్స్, ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్ లేకుండా ఇసుక ట్రాక్టర్లు రాంగ్ రూట్లో రోడ్డెక్కుతూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రెవెన్యూ అధికారులు దాడులు చేసిన సమయాల్లో అధికారులు భయపడే విధంగా వాహనాలను వారి మీదకు తీసుకెళ్లి తప్పించుకున్న ఘటనలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రతీ రోజు రాకపోకలు సాగించే మెదక్-మంబోజిపల్లి రోడ్డులో అక్రమార్కులు దర్జాగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు.

తూతూ మంత్రంగా విధుల నిర్వహణ

ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న అధికారులు తూతూ మంత్రంగానే విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణా శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. జిల్లాలోని వాగులు, ప్రభుత్వ భూముల్లో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిన ఇసుక, మట్టి తవ్వకాలు చేపడుతున్నా మైనింగ్ అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. జిల్లాలో మైనింగ్ శాఖ అధికారులు ఉన్నట్టా.. లేనట్టా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఇసుక తరలిస్తున్నట్లు స్థానికులు సమాచారం ఇస్తే స్థానిక తహశీల్దార్ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి దాడులు చేస్తున్నారు. అయితే ఇసుక వాహనాలను సీజ్ చేసి పోలీసులకు, ఆర్టీఏకు అప్పగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు అందుకు భిన్నంగా నామమాత్రంగా చర్యలు తీసుకొని కేవలం రూ. 5 వేల వరకు డిడి కట్టించుకొని గంటల వ్యవధిలోనే వదిలేస్తున్నారు. దీంతో బయటకు వచ్చిన మరుసటి గంట నుంచే తిరిగి ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. కనీసం అక్రమార్కులు నిల్వ చేసిన డంప్‌లను సీజ్ చేసి వేలం వేసినా ప్రభుత్వానికి ఎంతో కొంత ఆదాయం సమకూర్చిన పరిస్థితి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే వాహన నిబంధనల ప్రకారం ప్రతి వాహనానికి నంబరు ప్లేట్, డ్రైవర్లకు లైసెన్స్ కచ్చితంగా ఉండాల్సి ఉండగా, ఎలాంటి నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ఇప్పటి వరకు చర్యలు చేపట్టి కేసులు నమోదు చేసిన పరిస్థితి లేదు. అలాగే ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను, ఆదాయాన్ని కాపాడాల్సిన పోలీసులు కళ్ళ ఎదుట జరుగుతున్న ఇసుక దోపిడీని అడ్డుకొలేకపోతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నా పట్టించుకున్న పరిస్థితులు లేవంటే విధి నిర్వహణలో పోలీసుల నిర్లక్ష్యం, అవినీతిని అద్దం పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఇసుక దోపిడీని అడ్డుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలరాజు

మెదక్ పట్టణంలో పసుపులేటి వాగులో కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి. కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా కోట్ల విలువ చేసే ఇసుకను దొంగలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్‌పైనా కేసు నమోదు చేయలేదు. పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారంతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. ఇసుక అక్రమదారులకు సహకరిస్తున్న పోలీస్ రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

మదన్ రెడ్డికే నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ నియోజకవర్గ ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మదన్ రెడ్డికే టికెట్ ఇవ్వాలని సోషల్ మీడియా నాయకులు మహమ్మద్ పాషా, మండల యూత్ అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కౌడిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌పై ఆలస్యం చేయడమెందుకని ప్రశ్నించారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల మనిషిగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డికే టికెట్ ఇవ్వాలని లేదంటే నర్సాపూర్ నియోజకవర్గంలో ఓట్లు కనుమరుగవడం ఖాయమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు చిలుముల నీడలో ఉండేవారని, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనదేనన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఈసారి టికెట్ ఇవ్వకుంటే పార్టీకి నష్టమే జరుగుతుందన్నారు. మదన్ రెడ్డి ప్రజా నాయకుడని, ఆయన చేసిన అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టికెట్ ఇవ్వకుండా ఒక ఫార్మా కంపెనీ యజమాని ఎమ్మెల్యే పార్టీ విడాలని కుట్ర చేస్తున్నాడని, అతని డబ్బు మూటాలు జనాన్ని మోసం చేయలేవని హెచ్చరించారు. ఈ కుట్రలను భగ్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ లింగం గౌడ్, ముట్రాజ్ పల్లి ఉపసర్పంచ్ వెంకటేశం, మహమ్మద్ నగర్ ఉపసర్పంచ్ ఫారూఖ్ రాఘవేందర్, తునికి ఆలయ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, మైనార్టీ నాయకులు బాబర్, లక్ష్మీనారాయణ, ఆరిఫ్ ఆయా గ్రామాల సోషల్ మీడియా కన్వీనర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా కదులుతున్న యువత

- స్వచ్ఛభారత్ కార్యక్రమాలు





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామాల స్వచ్ఛతే లక్ష్యంగా గ్రామాలలో యువత స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆరో వార్డులోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో చేపట్టారు. పాఠశాల ప్రహరీ గోడ, గదుల వెనుక భాగాన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి చీపుర్లతో శుభ్రపరిచారు. ఇప్పటివరకు నిరంతరాయంగా 378 వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మనోహరాబాద్ మండలం కూచారంలో నేచర్ ఐకాన్ యువత ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత గత 283 వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తుండగా ఆదివారం గ్రామంలోని ఒకటో వార్డులో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఇందులో యువత వార్డులోని పిచ్చి మొక్కలను తొలగిస్తూ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ కోసం మొక్కలకు పాదులను తీసి చుట్టుపక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నేచర్ ఐకాన్ యువత తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి గోడకూలి దంపతులకు తీవ్రగాయాలు

- 108 ఆలస్యంతో తీవ్ర అవస్థలు పడ్డ క్షతగాత్రులు





నవతెలంగాణ- కొల్చారం

అర్ధరాత్రి గోడకూలి దంపతులకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని పైతర గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాడబోయిన నాగేష్, మంజుల దంపతులు తమ నివాస గృహంలో నిద్రిస్తున్నారు. గతంలో నుంచే వారి ఇల్లు శిథిలావస్థలో ఉండగా ఇటీవల కురిసిన వర్షాలకు పాక్షికంగా దెబ్బతింది. దీంతో చిన్నపాటి మరమ్మతులు చేపట్టుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఆదివారం రాత్రి దంపతులు నిద్రిస్తున్న క్రమంలో ఒక్కసారిగా గోడ కూలి వారిమీద పడటంతో నాగేష్‌కు స్వల్ప గాయాలు కాగా మంజులకు బలంగా గాయాలయ్యాయి. వెంటనే లేచిన భర్త నాగేష్ భార్య మంజులపై పడిన గోడను పక్కన నెట్టేశారు. విషయం గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం కోసం 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా చాలా సేపటి వరకు అందుబాటులోకి రాలేదు. దీంతో క్షతగాత్రులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఆలస్యంగా వచ్చిన 108 అంబులెన్స్ క్షతగాత్రులను తీసుకుని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తూప్రాన్‌లో ఘనంగా వినాయక నవరాత్రులు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ మనోహర్ మండలాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఒకటవ వార్డులో రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరుగుతుంది. ప్రతినిత్యం భక్తిశ్రద్ధల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, దంపతులతో కలిసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించినా ఆయన వినాయకుడు ప్రతి ఒక్కరికి విఘ్నాలను తొలగించి సుఖశాంతులతో ఉండే విధంగా చల్లగా చూడాలని ఆయన వేడుకున్నారు. ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన రుద్రసేనా యూత్ విగ్రహం వద్ద కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు కలిసి నిర్వహిస్తూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్. మైనారిటీ వార్డ్ అధ్యక్షులు సత్తార్ లతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు రుద్రసేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ముఖ్యం

- తూప్రాన్ సీఐ శ్రీధర్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆత్మరక్షణకు కరాటే చాలా ముఖ్యమని దాంతోపాటు దేహదారుఢ్యం పెరగడంతోపాటు మనిషి ఆరోగ్యంగా ఉంటారని చిన్ననాటి నుంచే కరాటేపై ఆసక్తిని పెంచుకోవాలని తూప్రాన్ సీఐ శ్రీధర్ పేర్కొన్నారు. డైనమిక్ షోటోఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం తూప్రాన్ మండలం ఘనపూర్ శివారు ఫంక్షన్ హాల్‌లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. ఇకరాటే పరీక్షలకు నాలుగు జిల్లాల నుంచి 150 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నట్టు నిర్వాహకులు ప్రెసిడెంట్ సిహెచ్ సాయికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తూప్రాన్ సీఐ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండే కరాటేపై ఆసక్తిని పెంచుకోవాలని, ఆత్మ రక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీధర్, మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డిలు బెల్టులు సాధించిన వారికి బెల్టులను ప్రదానం చేశారు. ఇందులో ఎనిమిది మంది బ్లాక్ బెల్ట్‌ను సాధించగా, 25 మంది బ్రౌన్ బెల్టులను, పర్పుల్ బెల్టు 35 మంది, బ్లూ బెల్ట్ 45 మంది, ఆరెంజ్ బెల్ట్ 50 మంది, ఎల్లో బెల్ట్ 32 మంది సాధించగా వారికి బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సురేష్, ట్రెజరర్ శ్రీనివాస్, ఎగ్జామినర్‌లు శంకర్, జనార్ధన్, స్వామి, శ్రీరాములు, దేవరాజ్, నయీమ్, షాబుద్దీన్, స్వామి, మహేష్, గణేష్, రాజు, వెంకటేష్ ఎగ్జామ్ నార్లుగా వ్యవహరించారు. ఇందులో నాయకులు ఆంజనేయులుతో పాటు కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-కౌడిపల్లి

ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులు చిలుముల నందిత శ్వేదరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆశిరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా 15 మంది పంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చిలుముల ఫ్యామిలీ ఉమ్మడి జిల్లాలో ఎన్నో పదవులు అనుభవించి ప్రజలకు సేవలు చేసిన వ్యక్తి అని తెలిపారు. ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా లేనివారికి ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పెళ్లిలకు పుస్తె మట్టెలు నిత్యవసరాల వస్తువులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మురళీధర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులు రెడ్డి రాజు, రమేష్, సామేలు, బాలయ్య సత్తయ్య సాయిలు లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నష్టం చేస్తే అంతు చూస్తాం

- కోవర్టల తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు
- సీనియర్ కాంగ్రెస్ నేత పంతులు భూమన్న

నవతెలంగాణ -పాపన్నపేట

బీఆర్ఎస్ నాయకురాలు సునీతా లక్ష్మారెడ్డితో లాలూచీ పడి కాంగ్రెస్‌కు నష్టం చేస్తున్న మెదక్, నర్సాపూర్ నియోజక వర్గ నేతల తీరుపై సీనియర్ కాంగ్రెస్ నేత పంతులు భూమన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు బాస్‌గా ఉన్న మెదక్‌కు చెందిన నేతతోపాటు నర్సాపూర్‌కు చెందిన పీసీసీ నేత కలిసి సునీతారెడ్డి ద్వారా మంత్రి హరీష్ రావుతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటున్నారని, ఈ విషయంలో స్పష్టమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ప్రకటించారు. మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ గెలవకుండా చేసేందుకు కాంగ్రెస్‌లోని ఇద్దరు నేతలు అధికార పార్టీకి చెందిన సునీతాలక్ష్మారెడ్డి, మంత్రి హరీష్ రావుతో కలిసి కుట్ర చేస్తున్నామని ఆరోపించారు. జిల్లాలో అధికార పార్టీతో కలిసి మిషన్ భగీరథ పనులు చేసుకుంటూనే, కాంగ్రెస్‌లో కొనసాగుతూ పార్టీని ఎదగనీయకుండా చూస్తున్నారని ఆరోపించారు. వీరి వ్యవహారంపై త్వరలో ఏఐసీసీకి ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. సదరు నేతలకు ఇష్టం లేకుంటే పార్టీ నుంచి వెళ్లి పోవాలని సూచించారు., ఇలానే బీఆర్ఎస్‌తో కలిసి కాంగ్రెస్‌కు నష్టం చేస్తే కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఘనంగా గణపతి హెూమం



నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రంలోని భజరంగ్ దళ్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ దేవాలయంలో ఆదివారం ఘనంగా గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మణశాస్త్రి మాట్లాడుతూ అందరు సుభిక్షంగా ఉండి దేవుడి కటాక్షం అందరికి ఉండాలని హెూమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌ను భజరంగ్‌దళ్ సమితి సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ 3 సంవత్సరాలుగా భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుకుంటూ మట్టి విగ్రహాన్ని పూజించడం కుల మతాలకు అతీతంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు, గ్రామంలో ప్రతి ఒక్కరిని భక్తి పరవశంలోకి తీసుకవెళ్తున్న సభ్యులను అభినందించారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సింలు, శెనిగపల్లి తిరుపతి, జీపీ స్వామి, బట్టు మహేష్, నాయిని వెంకటేశం, జాల పోచయ్య, బాబు, చంద్రశేఖర్, జాల రవి, కరుణాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్



నవతెలంగాణ-సిద్దిపేట

33 వార్డుకు సంబంధించిన 120 మంది యువతీ, యువకులకు మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేయడం జరిగిందని వార్డు కౌన్సిలర్ తస్లీమ్ బేగం-అబ్దుల్ మొయిజ్ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ యువతీ యువకుల కొరకు తన స్వంత ఖర్చుతో మంత్రి లైసెన్స్‌లు ఇప్పించడం జరుగుతుందని, సిద్దిపేట అన్ని రంగాల్లో ముందు ఉంచడం లో మంత్రి కృషి ఎనలేనిదని తెలిపారు. టౌన్ బీసీ సెల్ కో ఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లు అందిస్తున్న మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఇబదుల్లాహ్ ఖురేషి, సీనియర్ నాయకులు గోరేమియా, జాకిర్, గౌస్, ఖయ్యుమ్ పాషా, షాహెద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించాలి

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మీడియా సెక్రెటరీ విజయ్ గణేష్



నవతెలంగాణ-సిద్దిపేట

భూమి కోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మీడియా సెక్రెటరీ విజయ్ గణేష్ అధికారులను కోరారు. ఆదివారం అయన మాట్లాడుతూ ఆమె పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమన్నారు. సెప్టెంబర్ 26న తెలంగాణ సాయుధ పోరాటనికి ప్రతీకగా వీరనారి చిట్యాల ఐలమ్మ 128వ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర, సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఐలమ్మ జయంతిని నిర్వహించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన అంగన్‌వాడీలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరిస్తుందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం పద్మ అన్నారు. అంగన్వాడీల రాష్ట్రవ్యాప్త నిర్వధిక సమ్మె 14వ రోజుకు చేరుకున్న సందర్భంగా బీజేఆర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎం పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పద్ధతే ఉండదంటూ నమ్మబలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ వాగ్దానం ఏమైందంటూ నిలదీశారు. 9 సంవత్సరాల కాలంలో అనేక రూపాల్లో సేవ చేసినప్పటికీ మాకు నువ్వు ఇచ్చే బహుమానం ఏంటని ప్రశ్నించారు. తమ న్యాయమైన డిమాండ్లు ఎందుకు పరిష్కారం చేయట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి సమ్మె చేస్తున్న ఉద్యోగులతో చర్చలు జరిపి సమ్మె విరమించడానికి కృషి చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు కళావతి, అరుణ, అంజమ్మ, రాజవ్వసరళ కమలతదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్జన్ అవార్డు అందుకున్న డాక్టర్ భాస్కర్



నవతెలంగాణ-సిద్దిపేట

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హైదరాబాద్ జుబ్లీహిల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ వైద్యుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన లోహిత్ సాయి ఆదసుపత్రి వైద్యులు డాక్టర్ ఏ భాస్కర్ ఉత్తమ సర్జన్ అవార్డును ప్రముఖ సినీ నటుడు సుమన్, ఐఎంఏ అధ్యక్షులు వేణుగోపాల్ చారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఏ భాస్కర్ మాట్లాడుతూ అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు అతి తక్కువ ఖర్చులో మెరుగైన వైద్య సేవలను తమ ఆసుపత్రిలో అందిస్తున్నామన్నారు. అత్యంత అధునాతన పద్ధతిలో శస్త్ర చికిత్సలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనరల్ సర్జన్ మధుశేఖర్, డాక్టర్.జయంతి, డా.మంజుల, నాగేందర్, డా.వెంకటి, గెలాక్సీ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించే దమ్ము ప్రభుత్వానికి లేదు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న గ్రూప్-1 పరీక్షను సక్రమంగా నిర్వహించే దమ్ము ఈ ప్రభుత్వానికి లేకుండా పోయిందని బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నా రు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నా ఈ పోరంబోకు ప్రభుత్వనికి, గ్రూప్ -1 పరీక్ష నిర్వహణలో టీఎస్పీఎస్సీ బాధ్యతారాహిత్యానికి వ్యతిరేకగా ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. పేపర్ లీకేజీలతో, అస్తవ్యస్త నిర్వహణతో నిరుద్యోగుల జీవితాలతో ఈ పోరంబోకు ప్రభుత్వం ఆటలాడుకుంటుంది అన్నారు. టీఎస్పీఎస్సీ బాధ్యతారాహిత్యం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం అప్పులు చేసి అష్ట కష్టాలు పడి చదువుతున్న నిరుద్యోగులను అగమ్య గోచర స్థితిలోకి నెట్టివేసిందన్నారు. ఓ వైపు వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కేవలం పరీక్ష రాస్తున్న అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోవడానికి ఖర్చులు సాకుగా చూపి నిర్లక్ష్యం చేసినందురే ఆదివానం విద్యార్థులు, నిరుద్యోగులు మళ్లీ అప్పులు చేసి పుస్తకాలతో కుస్తీ పడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పూర్తిస్థాయిలో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్, బీజేవైఎం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నే శేఖర్, బీజేవైఎం గజ్వేల్ టౌన్ అధ్యక్షులు అర్కే యాదవ్, బీజేవైఎం మర్కుక్ మండల అధ్యక్షులు పత్తి మహేష్, బీజేవైఎం ములుగు మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, యాదవ్, తదితరులు పాలుగోన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా



నవతెలంగాణ-మర్కుక్: సిఎం సహాయ నిది పేదలకు ఆర్థికంగా ఎంతో భరోసాను నిస్తుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన జాలని రమేష్ కు రూ.60 వేల సిఎం సహాయ నిది చెక్కును గ్రామ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్‌రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ జాలని బాలనర్సయ్య అత్మ కమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ గాలేష్, శమ్మని బాస్కర్, కృష్ణ, మల్లయ్య, నర్సయ్య, తదితరులున్నారు.

గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మర్కుక్: మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో నెలకొల్పిన గణపతి మండపాల వద్ద మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ జాలని బాలనర్సయ్య అత్మ కమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు నాయకుల శమ్మని బాస్కర్, కృష్ణ, బాలకృష్ణ, రమేశ్, జయరాం, సత్యం, బాలకృష్ణ, తదితరులున్నారు.

ప్రభుత్వ తప్పిదం వల్లనే గ్రూప్-1 పరీక్ష రద్దు

నవతెలంగాణ-నంగునూరు: రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం వల్లనే గ్రూప్ -1 పరీక్ష రద్దయిందని బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం, నంగునూరు మండలం ఇంచార్జ్ రంగధాం భాను అన్నారు. బీఎస్పీ డిమాండ్ చేసినట్లుగా టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి పరీక్షలను నిర్వహించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. వెంటనే కొత్త కమిషన్‌ను నియమించి పరీక్షలను జరపాలన్నారు. లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామన్నారు.

సడక్ బంద్‌తో ప్రభుత్వం దిగి రావాలి

- జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై ఈనెల 29న జరిగే సడక్ బంద్ తో ప్రభుత్వం దిగి రావాలని జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఆదివారం జేఏసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతం నేడు అస్తిత్వాన్ని కోల్పోయి వెలవెల పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అశాస్త్రీయంగా ఇరు ప్రాంతాలను విడదీసి ఈ ప్రాంతం ఎంతో నష్టపోయిన చేర్యాలకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం అన్ని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి గత కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ డివిజన్ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని, స్థానికేతరుడైన ముత్తిరెడ్డిని చేర్యాల ప్రాంత ప్రజలు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో భాగంగా ఈనెల 29న చేర్యాల, ముస్త్యాల, మద్రి ముచ్చాల సెంటర్ జాతీయ రహదారులపై మధ్యాహ్నం 12 నుండి 2గంటల వరకు సడక్ బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సడక్ బందుకు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూలిమిట్ట మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, గ్రామ కన్వీనర్ వెలుగల రఘువీర్, శిగుల్ల



బాల్ రాజు, ఉల్లెంగల రాం బ్రహ్మం, శిగుళ్ల బీరయ్య, పందిళ్ల అంజయ్య, రేసు మల్లేష్, మహిపాల్ రెడ్డి, మల్లయ్య, కనకయ్య, యాదగిరి, సాయి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో సడక్ బంద్

జేఏసీ గ్రామ కన్వీనర్ కొంగరి వెంకటస్వామి

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా అంబేద్కర్ స్ఫూర్తితో ఈ నెల 29 న జరిగే సడక్ బంద్ ను జయప్రదం చేయాలని చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ జేఏసీ కన్వీనర్, మాజీ సర్పంచ్ కొంగరి వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ముస్త్యాల గ్రామ బస్టాండు ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి గ్రామ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలోపూలమాలవేసిన అనంతరం కొంగరి వెంకటస్వామి మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల చేర్యాల ప్రాంతా న్ని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత చేర్యాల ప్రాంతం రోజురోజుకు అభివృద్ధి చెందాలే కాని ఎలాంటి అభివృద్ధి చెందకుండా రోజు రోజుకు దిగజారి పోయేటట్లు



అధికారంలో ఉన్న ఎమ్మెల్యేబి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చేస్తున్నారని, వీరి చర్యలను ఖండిస్తూ ఈ మధ్యకాలంలో జేఏసీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడం జరిగిందని గత 14 రోజులుగా చేర్యాల పాత బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం ఇప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడం లేదన్నారు.వెంటనే చేర్యాల ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని జేఏసీ డిమాండ్ చేస్తూ ఈ నెల 29 న పెద్ద ఎత్తున సడక్ బంద్ కార్యక్రమం ముస్త్యాల ప్రధాన రహదారి ప్రధాన రోడ్డుపై తలపెట్టడం జరుగుతుందన్నారు. ఈ సడక్ బంద్ కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా అందరూ తన సొంత సమస్యగా భావించి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కో కన్వీనర్ కొంగరి వెంకట మావో, జేఏసీ సాంస్కృతిక విభాగం మండల కన్వీనర్ మేడిపల్లి చందు, గ్రామ జేఏసీ నాయకులు మిన్నాల పురం అంజయ్య, మీస యాదయ్య,బాల మల్లయ్య, ఎండి. ఎజాస్, ఎండి. అప్సాద్, గుండ్ర వీందర్, తరిగొప్పుల నర్సింలు , గూడెపు సురేందర్, గూడెపు సిద్దయ్య, తరిగొప్పుల సహదేవులు, చంద్రమౌళి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలు
- హుస్నాబాద్‌లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలపై గణనాధుని ఆశీర్వాదం ఉండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్, మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ పర్యటించారు. మీర్జాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని సొంత నిధులతో నిర్మాణం చేపడుతున్నారు. ఆలయంలోని వినాయక విగ్రహానికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణనాథుని వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు

మీర్జాపూర్ గ్రామానికి చెందిన మహిళలు వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మహిళలు పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆదివారం



ప్రత్యేక పూజలు చేశారు. నాగారం రోడ్‌లోని వినాయక మండపం, నెహ్రూ చౌక్ వద్ద స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో, మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో, వైశ్య భవన్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, 4వ వార్డులో యువకులు నెలకొల్పిన వినాయకుడిని,10వ వార్డులో గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని దర్శించుకుని ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంటపం వద్ద చిన్నారులు, యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులు, డప్పుచప్పులతో ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 1892లో మహారాష్ట్రలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జాతీయ సమైక్య పండుగగా ప్రారంభించారన్నారు. ఈ ఉత్సవాలు ప్రజలందరూ ఒక దగ్గర చేరి పేద ధనిక బేధం లేకుండా సామూహికంగా స్వాతంత్ర్య కాలం నుంచి చేసుకుంటున్నారన్నారు. ఆదిదేవుడు ఆ గణనాథుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని వినాయకుడిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మంత్రి ఆశ

- మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట

అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మంత్రి హరీశ్ రావు ఆశ అని, ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయులకు, వారి కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు. ఆదివారం మంత్రి ఆదేశాల మేరకు అంబిటస్ స్కూల్‌లో పట్టణంలోని ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయులకు, వారి కుటుంబ సభ్యులకు చేపట్టిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి కాశినాథ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ప్రజలందరి కోసం ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటారన్నారు. ఉపాధ్యాయులు నిత్యం పాఠాలు చెప్పు... తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తుంటారని, మంత్రి



ఉపాధ్యాయుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని 37 పాఠశాలలకు చెందిన సుమారు 1200 ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్ల యోగేందర్, బీఆర్ఎస్ నాయకులు మరుపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శ్రీకాంత్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బస్తి దావఖానాలో ఉచిత ఆరోగ్య పరీక్షలు

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని గోదాం గడ్డలోని బస్తీ దవఖానలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక కార్డు (బి ఓ సి) లేబర్ కార్డు కలిగిన వారికి 75 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. ఆదివారం బస్తి దావకాన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ భవన, నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు సి ఎస్ సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సద్వినియోగం



చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్ , మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న ఐలేని శంకర్ రెడ్డి,యండి అయూబ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలి

- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నేత , హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బిసి బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టసభలలో అవకాశం కల్పించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే కేంద్రానికి నివేధించినట్లు స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీ కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. చట్టసభలలో వారికి అవకాశం కల్పించడంతో వారి వారి కులాలను అభివృద్ధి చేసుకోగలుగుతారని తెలిపారు. ముఖ్యంగా బీసీ కులాలు ఐక్యంగా ఉంటూ హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ పార్టీలు బీసీలను ప్రోత్సహిస్తూ చట్టసభలలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని చెప్పారు. రాజకీయ చైతన్యంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా బీసీ కులాలు అభివృద్ధి సాధించాలన్నారు. ఇందుకు అన్ని రకాలుగా సహకరిస్తున్న సీఎం కేసీఆర్ కు రుణపడి ఉండాలని అన్నారు . ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ ధర్నా ఫలితంగానే కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందన్నారు. బీసీలు సైతం ఐక్యంగా ఉద్యమించి రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన



అవసరం ఉందని ఆకాంక్షించారు. దేశంలో బీసీలు అణచివేతకు గురవుతూ తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించని పక్షంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గజ్వేల్ నియోజకవర్గ, మండలాల అధ్యక్షులు, నేతలు కొంటెమైన నర్సింలు, శ్రీరామ్ నార్సింలు, జీర రాజు , రొట్టెల శ్రీనివాస్, గొడుగు జ్యోతి స్వామి, సున్నం భాస్కర్, అనిల్, భాస్కర్ ఎల్లేష్ , సుదర్శన్ , కృష్ణ , అంజనేయులు, గణేష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

ముదిరాజ్‌లకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

ఏ రోజైతే కులాలు రాజకీయంగా ఎదుగుతాయో అప్పుడే కుల అభివృద్ధి జరుగుతుందన్న మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు, హైకోర్టు అడ్వకేట్ కొట్టాల యాదగిరి అన్నారు. ఆదివారం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీ ముదిరాజులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించడం సరికాదని పేర్కొన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు

నవతెలంగాణ-రాయపోల్

నూతనంగా నియమించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఆదివారం హైదరాబాద్‌లో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన అభినందించారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం సంపూర్ణంగా అమలు జరిగేలా, నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, హత్యాచారాలు అరికట్టేందుకు కృషి చేయాలని, అన్యాయం జరిగిన బాధితులకు సత్వరమే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి



నీరుడి స్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి, సాహసం జిల్లా అధ్యక్షులు కొడకండ్ల నర్సింలు, అభినవ అంబెడ్కర్ జిల్లా అధ్యక్షులు బైరం శివ కుమార్, తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు, సాహసం గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల బాబు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, తదితరుల పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్ -1 పరీక్ష పేపర్ రద్దు

నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగానే గ్రూప్ వన్ పరీక్ష పేపర్ రద్దయినట్లు బీజేపీ గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారు మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగుల పాలిట శాపంగా తెలంగాణ ప్రభుత్వం మారిందన్నారు. లక్షలమంది నిరుద్యోగులు ఎన్నో ఆశలతో ఎన్నో కలలు కంటు ఎన్నో రోజులు రాత్రిం బవల్లు నిద్రాహారాలు మాని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆశతో ఎంతో కష్టపడి చదివి పరీక్షలు రాస్తే లీకేజీలు, పరీక్షల రద్దుల పేరిట అడుగడుగునా ఏదో ఒక రకంగా నిరుద్యోగుల జీవితాలతో



చెలగాటమాడుతున్నట్లు వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు వంజరి రాజు, పంజాల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ , స్వామి, వినోద్ , శ్రీకాంత్ గౌడ్ , బాలయ్య నాయకులు బాలగౌడ్ , సత్యం నర్సింహులు వినోద్ స్వామి కుమార్ సన్విష్ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి

- ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నిరుద్యోగుల హక్కులను పాలక ప్రభుత్వాలు ఖాలరస్తున్నాయని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల ఏఐవైఎఫ్ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని అలాగే ప్రభుత శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కారన్నారు. యువత పెద్ద పెద్ద చదువులు చదివి ఉపాధి లేక విదేశాలకు కూలీలుగా వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వాలు



ఉద్యోగాల భర్తీ చేయడం లేదని మండిపడ్డారు. ఉపాధి లేని నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసునకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేకుండా యువత చేతిలో అధికారం కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గడిపే మల్లేష్, గూడ పద్మ ఏఐవైఎఫ్ నాయకులు జంగం ప్రశాంత్, బిచ్చాల శ్రీనివాస్, రాయకుంట మంజులా, తొందూరి రేవతి, రజిత, ప్రశాంత్, రాజు, తిరుపతి మహేష్, రామస్వామి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ కొత్త ప్రభాకర్

నవతెలంగాణ-రాయపోల్

విపత్కర సమయంలోనే మనుషులందరూ మనోధైర్యంగా ఉండాలని మెదక్ పార్లమెంటు సభ్యులు, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా కొత్త అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో బాల్య కుటుంబాలను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డేపల్లి ఎంపీటీసీ చాకలి ప్రభాకర్ తండ్రి సత్తయ్య శనివారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, సత్తయ్య మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎంపీటీసీ ప్రభాకర్‌కు భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అయ్యగాళ్ల



భిక్షపతి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి,వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, తొగుట మండల అధ్యక్షులు రాంరెడ్డి,కల్లూరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు చిరంజీవి, శ్రీనివాస్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, గణేష్, శివ, బిఆర్ఎస్వి నాయకులు కిషన్ ముదిరాజ్, తుప్పతి ప్రవీణ్, తుడుం ప్రశాంత్, ఆనంద్, పాల్గొన్నారు.

ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం



నవతెలంగాణ- గజ్వేల్: భారత్ నగర్ సిరి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 108 లీటర్ల ఆవు పాలతో స్వామి వారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేశారు. 19వ వార్డ్ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజుతో పాటు పెద్ద వార్డ్ సభ్యులు, యూత్ సభ్యులు, జగ్గయ్యగారి శేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంపత్ కుమార్, తోడుపునూరి బలేష్, బాలకిషన్, చింత వెంకటేష్, టింకు రెడ్డి,శివ, టిల్లు రెడ్డి, భాను ,రజినీకాంత్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 25 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ఆదర్శ ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో "కాచం ఫౌండేషన్" వారి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురువులను ఘనంగా సన్మానించారు. సిద్దిపేట జిల్లా నుంచి జగదేవ్పూర్ మండల కేంద్రములోని తెలంగాణా ఆదర్శ పాఠశాల లో టిజీటీ తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వి.నరేందర్ ని ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్సీలు బిగాల గణేష్ గుప్త , బోగ్గారపు దయానంద గుప్త , ఏ ఎస్ పి పోల విజయకుమార్ , ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వర్, వైశ్య వికాస వేదిక గౌరవ సలహాదారులు దైవాదీనం ,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రాజయ్య



నవతెలంగాణ-దౌల్తాబాద్


పబ్బ అశోక్ కుటుంబ సభ్యులు ఇటీవల కాశి పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని బోనాల గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బాల్యమిత్రుడైన, సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రాజయ్య క్షతగాత్రులను ఆదివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ జర్నలిస్టు శంభ లింగం, తదితరులు ఉన్నారు.

అసైన్డ్ భూములు.. అన్యాక్రాంతం.!


- దుంపలకుంట ప్రధాన రహదారిని ఆనుకుని రియల్ దందాలు
- గృహాలు, భవనాల భూములకూ రైతుబంధు
- చట్టాలకు తూట్లు.. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- సమగ్ర విచారణలు జరపాలని స్థానికుల డిమాండ్

నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని వ్యాపార కేంద్రమైన దుంపలకుంట ప్రాంతంలో నిరుపేద దళిత, గిరిజన, బిసి కుటుంబాల జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇచ్చిన లావాణి, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. అధికార పార్టీ నాయకులుగా చలామణి అవుతున్న కొందరు ప్రముఖులే సూత్రదారులుగా చట్టాలను తుంగలో తొక్కుతూ సాగు భూముల్లో 'రియల్' దందాలు సాగిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములు గిరిజనులు కానీ, గిరిజనేతరులు కానీ క్రయ విక్రయాలు జరపడం, వ్యవసాయేతర నిర్మాణాలకు వినియోగించడం చట్ట విరుద్ధం. కానీ



అసైన్డ్ భూముల చట్టాలు ఉల్లంఘించి కారుచౌకగా కొనుగోలు చేసిన అసైన్డ్ తదితర సాగు భూముల్లో భారీ వ్యాపార దుకాణాలు నిర్మిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గృహాలు, భవనాలు నిర్మించిన సాగు భూములకు కూడా రైతుబంధు ఇస్తున్న తీరు పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసైన్డ్‌భూములు ఏకంగా వ్యాపార సముదాయాలుగా మారుతున్నా. ప్రభుత్వ ధరణి వెబ్‌సైట్‌లో అసైన్డ్ భూములుగా నమోదై ఉన్నా వాటిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అధికార యంత్రాంగాలు అడ్డుకోలేకపోతున్న తీరుపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భూముల్లో వ్యవసాయేతర నిర్మాణాలను చేపట్టేందుకు తొలుత ప్రభుత్వం నుంచి ల్యాండ్ కన్వర్షన్ ఉత్తర్వులు పొందాల్సి ఉంటుంది. కానీ కొందరు నాయకులు అవేమి తమకు పట్టనట్టుగా యథేచ్ఛగా దుంపలకుంట ప్రధాన రహదారి చెంతనే భవనాలు, వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం గమనార్హం.



రహదారి చెంత భారీ అక్రమాలు

మండలంలోని యెనగండ్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దుంపలకుంటలో ప్రధాన రహదారి ఉండటంతో రోడ్డు పొడువున భూ కబ్జాలు, రియల్ దందాలు చట్టాల ఉల్లంఘనలు యథేచ్ఛగా సాగుతున్నాయి. చట్టాలకు విరుద్ధంగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుబంధు పొందుతున్న వ్యవసాయభూములు మొదలుకొని అసైన్డ్ భూములను సైతం కబ్జాలు చేయడం, బెదిరింపులకు గురిచేసి కారుచౌకగా కొనుగోళ్లు చేయడం, గిరిజనేతరుల భూములైతే వారిని ఏదోవిధంగా బ్లాక్ మైలింగ్‌లతో తక్కువ ధరకు భూములను సొంతం చేసుకొని వాటిని యథేచ్ఛగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మరికొందరు పెద్దమనుషులుగా మధ్యవర్తుల అవతారమెత్తి పంచాయతీలు, సెటిల్‌మెంట్లు చేస్తూ ఆ భూముల్లో పాగా వేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు



సాగిస్తున్నారు. వ్యవసాయ భూములు ల్యాండ్ కన్వర్షన్ లేకుండా ప్లాట్లుగా విభజించి యథేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఫలితంగా దుంపలకుంటలో ఒక కుంట భూమి రూ.10 నుంచి రూ.15లక్షల వరకు పలుకుతోంది.

సమగ్ర విచారణలు జరిగేనా..?

చట్టాలకు విరుద్ధంగా, ల్యాండ్ కన్వర్షన్ లేకుండా యథేచ్ఛగా వ్యవసాయ భూముల్లో చట్టాలకు విరుద్ధంగా భారీ భవనాలు, దుకాణా సముదాయాలు నిర్మిస్తున్న పరిణామాలపై గత ఆరు నెలలుగా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నిర్దిష్టమైన విచారణ జరపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. యెనగండ్ల పంచాయతీ పరిధిలోని దుంపలకుంటలో సర్వేనెంబర్ 338, 330 అసైన్‌మెంట్ పట్టాలు కలిగిన భూములను ప్రోహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ యాక్టు-1977 (పీవోటీ)కు విరుద్ధంగా కొనుగోలు చేసి భవనాలు నిర్మిస్తున్నారని, ఇది అసైన్‌మెంట్ యాక్టుకు విరుద్ధమని, ల్యాండ్ కన్వర్షన్ కూడా లేదని గతంలో కొందరు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ల్యాండ్ కన్వర్షన్ చేయని భూములకు గృహనిర్మాణాలు నిర్మించినట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి ధృవీకరణ పత్రాలు జారీ చేసి ఇంటి నెంబర్లు సైతం ఇవ్వడం గమనార్హం. అలాగే ఎస్సీ, ఎస్టీ లకు చెందిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమ య్యాయని జిల్లా అధికార యంత్రాంగం అసైన్డ్ భూముల కబ్జాలపై సమగ్ర విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డీబీఎఫ్ విన్నపం



నవతెలంగాణ-రాయపోల్

దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు దళితబహుజన ఫ్రంట్ విన్నవించింది. ఆదివారం హైరాబాద్‌లో రాష్ట ఎస్సీ,ఎస్టి కమిషన్ నూతన చైర్మన్ బక్కి వెంకటయ్యను డిబిఎఫ్ బృందం కలిసి సన్మానించి, వినతి పత్రం సమర్పించి చట్టం అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో రెవెన్యూ,పోలీసు శాఖలు తీవ్ర నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తున్నాయన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రజా సంఘాలతో కూడిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి ఏర్పాటు చేయాలన్నారు. చట్ట పరిరక్షణకు, ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ రూట్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. పై విషయాలపై చైర్మన్ వెంకటయ్య సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు దాసరి ఎగొండ స్వామి, పులి కల్పన,చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అలయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలోని అలయన్స్ క్లబ్ చేసిన సేవలు అభినందనీయమని అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బొజ్జ మధుసూదన్ అన్నారు. ఆదివారం జిల్లా పర్యటన సందర్భంగా గవర్నర్ సోమ వనజ ఆధ్వర్యంలో జిల్లా హానర్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ యొక్క , మెంబర్‌షిప్ గురించి, లైఫ్ మెంబర్‌షిప్ డెవలప్మెంట్ , సేవా కార్యక్రమాల గురించి సభ్యులను మోటివేషన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్స్ ఆత్మరాములు, వైకుంఠం, అంజయ్య, ఫాస్ట్ గవర్నర్ అంతయ్య, రాజేశ్వరి రెడ్డి, వైస్ గవర్నర్ శివ కుమార్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెను ఉధృతం చేస్తాం

- రాష్ట్ర ప్రభుత్వం సంఘాలతో చర్చలు జరపాలి
- మంత్రి సత్యవతి రాథోడ్ పచ్చి అబద్దాల కోరు
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు



నవతెలంగాణ-మెదక్

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం, జిల్లా కార్యదర్శి బసవరాజ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నందం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, ఐద్వా నాయకులు గీత, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 14 లక్షలకు పైగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణలో కొద్ది రోజులుగా పలు డిమాండ్లతో సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయకుండా, అన్ని పరిష్కారం చేశామని ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు. ఆగస్ట్ 18న మంత్రి జరిపిన చర్చల్లో కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. అదే మంత్రి ఆగస్ట్ 25న ఇచ్చిన హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను సగానికి తగ్గించి ప్రకటన చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని కప్పి పుచ్చి, అంగన్వాడీ ఉద్యోగులు న్యాయంగా చేస్తున్న సమ్మె పైన దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతుంటే, ఆ అంశాన్ని పక్కనపెట్టి కేంద్రం చుట్టూ తిప్పాలని చూడటం సరికాదన్నారు. కేంద్రానికి సంబంధం లేకుండా అనేక రాష్ట్రాలు, అనేక సౌకర్యాలను అంగన్వాడీ ఉద్యోగులకు అందిస్తున్నారన్నారు. తెలంగాణలో అదే విధంగా సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీ ఉద్యోగులు అడగటం తప్పేలా అవుతుందని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల గురించి మంత్రి మాట్లాడే ముందు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ గురించి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. నాలుగు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తున్న అస్సాం గురించి, మూడు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తున్న పశ్చిమబెంగాల్ గురించి ఎందుకు చెప్పటం లేదన్నారు. వెల్ఫేర్ బోర్డ్‌తో పాటు పెన్షన్ ఇస్తున్న కేరళ గురించి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇస్తున్న కర్ణాటక గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాలలో ఇస్తున్న వేతనాలు ఉన్నది ఉన్నట్టు కాకుండా తక్కువ చేసి చూపిస్తూ మంత్రి పచ్చి అబద్ధాలు ఆడటం సరికాదన్నారు. 2018లో కేంద్రం వేతనాలు పెంచితే ఈ అంశాన్ని పరిగనలోకి తీసుకోకుండా, ఏమీ పెంచలేదని మంత్రి హోదాలో అబద్ధమాడటం శోచనీయమన్నారు. పే స్కేల్ లేకుండా బేసిక్ వేతనం నిర్ణయం చేయకుండా పీఆర్సీలో కలిపితే తమకు న్యాయం ఎలా జరిగిందో మంత్రి చెప్పాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం రూ. 4,500 లు ఇస్తున్నదని తెలిపారు. తెలంగాణకు ముందు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1200 చెల్లించారని, ఇవి మినహాయిస్తే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేది కేవలం రూ. 7,950 మాత్రమేనని పేర్కొన్నారు. ఈ విషయాలను ప్రస్తావించకుండా మొత్తం వేతనం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని చెప్పటం సిగ్గుచేటన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పున్న ప్రభుత్వం వెనక పడ్డ రాష్ట్రాల వేతనాలతో పోల్చకూడదని, అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలతో పోల్చుకావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న పోరాటం పట్ల తన వ్యతిరేక వైఖరిని, అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘ నాయకులు రాజ్యలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, జగన్ పాల్గొన్నారు.

గుంటిపెల్లి దుర్గేశ్ ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నిరంతరం నిరుపేదల కోసం పోరాటాలు సాగించిన పోరాట యోధులు అమరజీవి గుంటిపెల్లి దుర్గేశ్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. ఆదివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో గుంటి పెల్లి దుర్గేష్ 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. దుర్గేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడిపె మల్లేశ్ మాట్లాడుతూ గుంటుపల్లి దుర్గేశ్ పేదలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగే వరకూ గుండె ధైర్యంతో ముందుండే వాడన్నారు. అమరవీరుల ఆశయాల సాధనకు పేదల రాజ్యం కోసం ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుట్ల శంకర్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు ఉపాధ్యక్షురాలు నేలవేణి స్వప్న, జనగాం రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెూటల్ వన్‌లో ముత్తిరెడ్డి వర్గీయులతో పల్లా సమావేశం





నవతెలంగాణ-కొమురవెల్లి

ముత్తిరెడ్డి వర్గీయులతో పల్లా రాజేశ్వర్ రెడ్డి హెూటల్ వన్‌లో ఆదివారం రాత్రి సీక్రెట్ సమావేశం ఏర్పాటు చేశారు. జనగామ టికెట్ అధికారికంగా ప్రకటించకపోయిన అంతర్గతంగా పల్లా రాజేశ్వర్ రెడ్డికే కేటాయిస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుండడంతో ఆదివారం మద్దూరు దూల్మిట్ట చేర్యాల కొమురవెల్లి మండలాల నుంచి ముత్తిరెడ్డి వ్యతిరేక వర్గ నాయకులు హైదరాబాదులోని పల్లా నివాసానికి వెళ్లి కలిశారు. చేర్యాలలో ముత్తిరెడ్డి అనుకూల వర్గ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని అధికారికంగా బీఆర్ఎస్ పార్టీ టికెట్ ప్రకటించే వరకు ముత్తిరెడ్డితోనే ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. సమావేశ అనంతరం అనూహ్యంగా ముత్తిరెడ్డి అనుకూల వర్గ ముఖ్య నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని హెూటల్ వన్ కు పిలిపించుకొని సమావేశమయ్యారు. మధ్యాహ్నం వరకు ముత్తిరెడ్డికి జై కొట్టి పల్లాను వ్యతిరేకించిన నాయకులు, సాయంత్రానికి హెూటల్ వన్ లో పల్లాకు జై కొట్టడంతో హైదరాబాదులో ఉదయం పల్లాను కలిసిన పార్టీ నేతలు కార్యకర్తలు ఆశ్చర్యానికి గురయ్యారు. టికెట్ ప్రకటించే వరకు నాయకులు ఎన్ని మలుపులు తిరుగుతారోనని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

డివిజన్ సాధించేవరకు జేఏసీ చేస్తున్న పోరాటాలకు మద్దతు

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి
- 14వ రోజు రిలే నిరాహార దీక్షలో ఛాంబర్ ఆఫ్ కామర్స్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని జేఏసీ చేస్తున్న పోరాటాలకు చేర్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్తి మద్దతు ఉంటుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి తెలిపారు.రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 14వ రోజుకు చేరుకోగా దీక్షలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా దీక్షల నిర్వహణ కోసం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున రూ.10 వేలు జేఏసీ నాయకులకు అందజేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలకపాత్ర పోషించిందన్నారు. నేడు చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష చిరకాల కోరిక అయిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముందుండి ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ దీక్షలలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి బద్దిపడగ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు అయిత రవీందర్, తాళ్లపల్లి వేణు గోపాల్, బాసెట్టి బుచ్చిరాములు, బిజ్జ రాము, వంగ కొండల్ రెడ్డి, చిగుళ్లపల్లి కృష్ణమూర్తి, పెద్ది అంజయ్య, బుక్క రాజు, లింగ నర్సింహులు, పాల లక్ష్మినారాయణ, సముద్రాల జగదీశ్వర్, కాలుసాని రాజమల్లారెడ్డి, గంప వెంకటయ్య, కాసుల కుమార్, బెజగం సత్తయ్య, తడక లింగం, ఆకుల లక్ష్మణ్, కలకుంట్ల శ్రీధర్, పర్పాటకం చంద్రా రెడ్డి, చంద్రవదన్ మున్నా, అవుశెర్ల భాస్కర్, సైకం రవీందర్ రెడ్డి, మంచాల అంజయ్య,పొన్నం నాగరాజు, జైన ప్రభాకర్ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్, జేఏసీ నియోజకవర్గ నాయకులు అందె అశోక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్, కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ కందుకూరి సిద్దిలింగం, బొమ్మగోని అంజయ్య, అవుశర్ల యాదయ్య, పోతుగంటి ప్రసాద్, బోయిని మల్లేశం, నర్ర కేశవులు, పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ రఘుపతిని రాయపోల్ మండలం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రఘుపతిని కాంగ్రెస్ నాయకుడు చింత వెంకట్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలో శాంతిభద్రతలు కాపాడటంలో నేరాలు నియంత్రణకు చేయాలని, జిల్లాలో రాయపోల్ మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి రంగారెడ్డి, ఇప్ప ఆనందం, ప్రభాకర్ గౌడ్, చింటూ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సమ్మెకు మద్దతు తెలిపిన యుఈఈయు.



నవతెలంగాణ-తొగుట

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి వాళ్ళ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సధాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ ఉద్యోగుల చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 14వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా (యుఈ ఈయు) యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. చట్టం ప్రకారంగా 15 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు వెళ్తున్న అంగన్ వాడి ఉద్యోగులను వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంకుశంగా వ్యవహరించడం సరి కాదని ఆరోపించారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి అంగన్వాడి సమ్మెను విచ్ఛినం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చెసే కుట్రలు మానుకొని చర్చలు జరిపి సమస్యలను పరిష్కా రం చేయాలని కోరారు. న్యాయ మైన డిమాండ్లను సాధించుకునే వరకు సమ్మెను ఉధృతం చేయాలని అంగన్వాడి ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.చట్టం ప్రకారం సమ్మెకు వెళ్తున్న అంగన్వాడి ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కక్ష సాధింపు చర్యలకు పోవడం,నిర్బంధాలు విధించడం సరైన విధానం కాదన్నారు.ఈ కార్యక్రమంలో యుఈఈయు గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షుడు భూపతి రాజు, తొగుట సెక్షన్ నాయకులు శ్రీనివాస్, సాదయ్య, రాజు, బాబు, పాషా,శ్రీకాంత్,సాగర్,మహేష్,మల్లేష్,అంగన్ వాడి ఉద్యోగులు అనిత, మాదవి, వసంత, వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో స్వచ్ఛత సండే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమములో భాగంగా ఆదివారం స్వచ్ఛత సండే అనే కార్యక్రమంతో 5వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ఆధ్వర్యంలో రోడ్లను క్లీన్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ వార్డులో నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, డ్రైనేజీ తీయడం, యాంటీ లార్వా కి సంబంధించిన స్ప్రే చేయడం, రోడ్లమీద, ప్లాట్లలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తొలగించడం, ఇంటింటికి తిరుగుతూ వార్డు ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు స్వచ్ఛత గురించి అవగాహన కల్పించామన్నారు. ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాల కార్యక్రమంపై అవగాహన చేపట్టమన్నారు. పట్టణ ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని, బహిరంగంగా రోడ్లమీద చెత్తను వేయకూడదని, తడి పొడి చెత్త ను వేరువేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లను వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, కౌన్సిలర్ భాగ్య రెడ్డి , కో ఆప్షన్ మెంబెర్ శంకర్ రెడ్డి , ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ వెంకటేష్, భవాని,వెంకటేష్, జవాన్లు సారయ్య, ప్రభాకర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తన్నపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సంబురాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంబురాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు దామోదర్, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణనాధులకు ప్రత్యేక పూజలు చేసిన మంజులరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని జ్యోతినగర్‌లో యూత్ కమిటీ ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపంలో నెలకొల్పిన గణనాధులును ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకురాలు, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణనాధుని మండపాలకు ప్రత్యేక ఆహ్వానం తెలిపిన యూత్ సభ్యులు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నగర్ కాలనీ వాసులు, యూత్ సభ్యులు, పద్మశాలి సంఘము సభ్యులు, మహిళలు తదితరులున్నారు.

బాలబ్రహ్మంకు సన్మానం



నవతెలంగాణ-కొండపాక

జాతీయ పురస్కారం పొందిన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్, జ్యోతిర్వాస్తు విద్వాన్ బిరుదు గ్రహీత భూర్గోజు బాల బ్రహ్మంను ఆదివారం యువ మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కోహెడ

ఆపద సమయంలో వేం వుంన్నామంటూ స్పందించిన ఎస్ఎస్సీ 2001-02 చిన్ననాటి మిత్రులు . మండలంలోని చెంచల్ చెర్వుపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి భర్త విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను తనతో కలిసి చదువుకున్న ఎస్ఎస్‌సీ 2001-02 చిన్ననాటి మిత్రులు ఆదివారం కలిసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే తన కుటుంబ సభ్యులకు తమ చిరు ఆర్థిక సాయంగా రూ.60,000/- లను అందజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షురాలిగా కనగండ్ల జ్యోతి



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షురాలిగా మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన కనగండ్ల జ్యోతి నియామకమయ్యారు. ఈ సందర్భంగా కనగండ్ల జ్యోతికి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ నియామకపత్రమందజేశారు. తనపై నమ్మకంతో మండలాధ్యక్షురాలిగా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులకు జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి శాయశక్తుల కృషి చేస్తానని జ్యోతి తెలిపారు.

గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

గణేష్ మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ డి.శంకర్ సూచించారు. ఆదివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద డెకరేషన్లకు వేసుకున్న ఎలక్ట్రికల్ వస్తువులను ఎర్తింగ్ రాకుండా చూసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉంటే నిమజ్జనం సజావుగా సాగుతుందన్నారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రాత్రి 10 గంటల లోపు నిమజ్జనం ముగించుకోవాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి లూస్ వైర్లు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కరెంటు స్తంభాల వద్ద మండపాలు ఏర్పాటు చేసిన వాళ్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవ తెలంగాణ-గజ్వేల్

యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యాదవరెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో యువతకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సమాజ సేవ కోసం యువత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని రంగాల్లో గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్యాణ్ నరసింగరావు, బాకీ స్వామి మామిడి శంకర్ ,మామిడి రాములు ,శేఖర్ అప్ప, నాగరాజు, చైతన్య యూత్ ప్రతినిధులు కీల కుమార్ ,మటమ్ సందీప్ శంకర్ శివ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సీఎం కృషి



నవ తెలంగాణ- గజ్వేల్

దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ చందనా రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు అధికారం చేపట్టగా తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సభ్యులు స్రవంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

అన్నదానం మహాదానం అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపము వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడి పల్లి కళ్యాణి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయకులు శ్రీనివాస్, నాగులు, గాడి పల్లి అనూఫ్ , బాలచంద్రం, రాజేశం, బలరాం, రామచంద్రం, పూల సత్యం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాల పంపిణీ

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, శివ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అత్తెల్లి శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో చిన్నారులకు దాదాపు 300 పుస్తకాలు పెన్నులు అందజేసి విశేష పూజలు భజనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని గణపతి నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి అత్యంత భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాల భాగంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ గణేష్ యూత్ అసోసియేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చకిలం సంపత్, ఎడెల్లి స్వామి, మల్లేశం, చందు, బిక్షపతి, వార్డ్ సభ్యులు మహిళలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



జోర సంచులతో గణపతిని తయారు చేసిన కళాకారులు దయాకర్



నవ తెలంగాణ-గజ్వేల్

భవంతున్ని భక్తులు ఎన్ని రకాలుగా వేడుకుంటాము. అలాగే వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ఆధ్యాత్మిక కళతో జోర సంచులను ఉపయోగించి అత్యద్భుతంగా భారీ వినాయకున్ని తయారు చేశారు వర్గల్ గ్రామానికి చెందిన బీఫార్మసీ విద్యార్థి దయాకర్. ఇలాంటి కళాకారులకు గుర్తించి గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఆదివారం సీతారాముల చిత్ర పటంతో దయాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తనంలోనే మంచికళను ఉపయోగించి జోరు సంచులతో భారీ గణపతి విగ్రహాన్ని తయారు చేయడం దయాకర్ భక్తికి నిదర్శనమన్నారు. కళ అనేది అందరికి రాదని అలాంటి కళను సొంతం చేసుకున్న ఈ యువకుడు ధన్యుడన్నాడు. మున్ముందు మరెన్నో కళలకు రూపునియ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, మహేందర్, కృష్ణ, వెంకట్, రాజు, భాస్కర్, సామాజిక కార్యకర్త సాధిక్ పాషా పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎల్లు అరవింద్‌కు మంజూరైన రూ 55 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం గ్రామ సర్పంచ్ రవీందర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కొండపాక మండల అధ్యక్షులు పాతకోటి లింగం గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్ , పాలకవర్గం సభ్యులు డాక్టర్ కనకసేన, సాదుపల్లి కనకసేన గౌడ్, ఎర్రగొల్ల బాలయ్య పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలోని అన్నదాన కార్యక్రమం.



నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మండలంలోని చందాపూర్ గ్రామంలో త్రిశూల్ యూత్ యువకులకు వినాయక ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. వారికి విగ్రహ దాత,అన్నదాన దాత బొడ్డు పద్మ - నర్సింలు యాదవ్ చందాపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలోని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శ్రీకాంత్,బొడ్డు నరేందర్,నరిశెట్టి మహేం దర్,ఏనుముల శ్రీనివాస్,డీలర్ బొడ్డు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సహాయ యూత్ గణపతిని దర్శించుకున్న ఎఫ్డిసి చైర్మన్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ 13వ వార్డ్ వాసవి నగర్‌లో సహాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ని రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డికి శాలువాతో సత్కరించి గణపతి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్డిసి చైర్మన్ మాట్లాడుతూ సహాయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం చాలా బాగుందని యూత్ సభ్యులను అభినందించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తూ యువతకు అండగా నిలుస్తున్న స్థానిక కౌన్సిలర్ సహనాజ్ సమీర్ లు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు శ్యామ్ పంతులు, బి ఆర్ ఎస్ నాయకులు గంగిశెట్టి రవీందర్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు స్వామి చారి,వార్డ్ సభ్యులు సహాయ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ రఘుపతిని రాయపోల్ మండలం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రఘుపతిని కాంగ్రెస్ నాయకుడు చింత వెంకట్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలో శాంతిభద్రతలు కాపాడటంలో నేరాలు నియంత్రణకు చేయాలని, జిల్లాలో రాయపోల్ మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి రంగారెడ్డి, ఇప్ప ఆనందం, ప్రభాకర్ గౌడ్, చింటూ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గణపతులను దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని పలు వినాయక మండపలలోని గణపతులను మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు సందర్శించారు. పట్టణంలోని 24వ వార్డులోని శ్రీ సాయి విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్, లయన్స్ యూత్ గణపతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వినాయక మండపాల నిర్వాహకులకు విరాళాలు



నవ తెలంగాణ - నిజాంపేట

మండల కేంద్రంలోని వినాయకుల విగ్రహాలను పెట్టే నిర్వాహకులకు నిజాంపేట గ్రామానికి చెందిన పంజా మహేందర్ విరాళాలు అందజేశారు. ఒక్కొక్క విగ్రహానికి రూ.5000 నుంచి మొదలుకొని రూ.10 వేల వరకు విరాళాలను ఇచ్చి యువతను ప్రోత్సహించారు. హిందూ సంప్రదాయాలను హిందూ ధర్మాలను పాటించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు నరేష్, పంజా బాబు, సామల మహేష్, బక్కోళ్ల బాగులు, జీడి బుమ గౌడ్, నసిరుద్దీన్, శ్రీనివాస్, యాదమ్మ, బండారి రామవ్వ, బండారి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.